మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పకడ్బందీగా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

పెద్దపల్లి, జనవరి5: ప్రజా పాలన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే అంశంపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందన్నారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్ చేయాలని సూచించారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి పొరపాటు కూడా లేకుండా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజాపాలన వెబ్‌సైట్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాట్లు చేశామని వివరించారు. వెంటనే పని ప్రారంభించి నిర్దేశించిన గడువు ప్రకారం ఈనెల 17లోగా పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసీల్దార్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం సంపూర్ణంగా లేకుంటే సేకరించాలని, ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించడానికి వీలులేదని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ, డీపీవో చంద్రమౌళి, ఈడీఎం కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతల పంపిణీ

కోల్‌సిటీ : ర్యాలీ తీస్తున్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 5: అయోధ్య రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలను శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేశారు. ఇద్లాపూర్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అక్షింతలను పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంతర వేన రజితతిరుపతి, గ్రామస్తులు అనుస మోహన్‌రెడ్డి, తోట శ్రీధర్, రానవేన రవీందర్, సిద్ధం శ్రీనివాస్, బండారి సదానందం, సోమోజి రమేశ్, అర్కటి చంద్రయ్య, దండవేన రవీందర్, బండారి కొమురయ్య, పనికెల ప్రదీప్, వంగళ కోమాల్‌రెడ్డి, రౌతు సదానందం, అక్కల సతీశ్, బూర్ల రాజయ్య, బాల్త రవీందర్, చొప్పరి మల్లేశం, జీల రాజయ్య, వైకుంఠం పాల్గొన్నారు.

కోల్‌సిటీ, జనవరి 5: అయోధ్య శ్రీరామ జన్మభూమి నుంచి తీర్థ క్షేత్ర ట్రస్టు పంపించిన శ్రీరాములోరి అక్షింతలను రామగుండం 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా కాలనీలోని బొడ్రాయి సమీపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అక్షింతలను శోభాయాత్రగా ఇంటింటికి తీసుకవెళ్లి పంపిణీ చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మంథని, జనవరి 5: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రాణి సూచించారు. స్థానిక క్రీడా మైదానంలో గంజాయి, మత్తు పదార్థాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. యువత వ్యసనాలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయించినా, వాడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నామన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

లాభాల వాటా చెల్లించాలి

గోదావరిఖని, జనవరి 5 : సింగరేణిలో రిటైర్డు కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. నాలుగు దశాబ్దాలు సింగరేణిలో పని చేసి సంస్థ ప్రగతికి పాటు పడినప్పటికీ వారికి సకాలంలో బకాయిలు చెల్లించాలని కానీ జాప్యం సరికాదని వెంటనే రిటైర్డు కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్, ఏరియర్స్ చెల్లించాలని సీఎండీని కోరారు.

సీఎండీని కలిసిన నాయకులు

గోదావరిఖని, జనవరి 5: సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు సీఎండీ బలరాంను సింగరేణి భవన్‌లో శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎండీని కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. సొంతింటి పథకం, ఇన్‌కం టాక్స్ రద్దు పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరగా అందుకు ఆయన అంగీకరింఇనట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, వీరభద్రం, ఆరెల్లి పోచం, రంగు శ్రీనివాస్, మాదన మహేశ్, గోవర్ధన్ తదితరులున్నారు.

నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలి

పెద్దపల్లి, జనవరి 5: ఆధార్ అప్‌డేట్ సమయంలో నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రాలు, మీ –సేవ కేంద్రాల్లో అధికంగా డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జూలపల్లి, జనవరి 5 : ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురి అసెంబ్లీ పరిధిలోని అబ్బాపూర్ (జూలపల్లి మండలం) లో శుక్రవారం ప్రజా పాలన గ్రామ సభ ఏర్పాటు చేశారు. తొలిసారి గ్రామానికి వచ్చిన లక్ష్మణ్‌కుమార్‌కు ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. అనంతరం గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, సర్పంచులు ఈర్ల మల్లేశం, దారబోయిన నరసింహం, ఎంపీటీసీ దండె వెంకటేశం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

వంద రోజుల్లో హామీల అమలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్, జనవరి 5: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, రాంపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల పరిధిలోని 13,14 వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన సభలకు ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారుల, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం 38వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌లో ప్రజా పాలన వార్డు సభను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వార్డు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికే ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు సమష్టిగా ముందుకెళ్దాం

- 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించాలి
- 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి
- సీఎండీ ఎన్.బలరాం దిశా నిర్దేశం
- సింగరేణి అన్ని విభాగాల జీఎంలతో సమీక్ష

మాట్లాడుతున్న సీఎండీ బలరాం

గోదావరిఖని/రామగిరి, జనవరి 5: సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతి రోజు విలువైన దేనని, ఇందుకోసం ప్రతి ఒక్కరు అంకితాభావంతో పని చేయాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం స్పష్టం చేశారు. సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశ ఇంధన అవసరాలు, రాబోయే వేసవిలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలన్నారు. రోజుకు 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలని ఆదేశించారు. రామగుండం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటిన్యూయస్ మైనర్లు, సీహెచ్‌పీలపై సమీక్ష చేసి దిశా నిర్దేశం చేశారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల్లో ఉత్పత్తి, రవాణా ఆశాజనకంగా ఉన్నాయన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8 శాతం వృద్ధితో 51 మిలియన్ టన్నులు, ఓబీ తొలగింపులో 6 శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. నూతన ప్రాజెక్టులకు ఎదురవుతున్న అవాంతరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ, ఇతర అనుమతులపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఒడిశాలోని నైనీలో చేపట్టిన బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారని వివరించారు. ఉపముఖ్యమంత్రి నేతృత్వంలో త్వరలోనే సింగరేణి ఉన్నతాధికారుల బృందం ఆ రాష్ట్రానికి వెళ్తుందన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఎన్ వీకే శ్రీనివాస్, జీ వెంకటేశ్వరరెడ్డి, ఈడీ అల్విన్, కో–ఆర్డినేషన్ జీఎం ఎం సురేశ్, జక్కం రమేశ్, సుబ్బారావు, దేవేందర్, సూర్యనారాయణ, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు..

కంటిన్యూస్ మైనర్ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని, జనవరి 5 : సింగరేణి సీఎండీ బలరాం అన్ని ఏరియాల జీఎంలు, ఏజెంట్లతో కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరు, లక్ష్యాల సాధనకు చేపట్టాల్సిన ప్రణాళికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంటిన్యూస్ మైనర్ యంత్రాల పనితీరు, బొగ్గు కటింగ్ సమయంలో చేపట్టాల్సిన రక్షణ చర్యలు తదితర విషయాలపై చర్చించారు. భూగర్భ గనుల్లో కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కీలకమని వాటిని సాధ్యమైనంత మేర పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. 11వ గనిలో ఎప్పటికప్పుడు బొగ్గు కటింగ్ పరిశీలిస్తున్నా మని జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. ఏజెంట్ చిలక శ్రీనివాస్, డీజీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

మంథని : దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

మంథని, జనవరి 5: మంథనిలో శుక్రవారం ప్రజా పరిపాలన దరఖాస్తులు స్వీకరించారు. దొంతులవాడలోని శ్రీ కన్యకాపర మేశ్వరి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏడో వార్డు ప్రజల నుంచి 426, మున్సిపల్ కౌంటర్‌లో 88 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ మలికార్జునస్వామి తెలిపారు. 13 వార్డుల్లో 5,066 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కార్యాలయంలో అందించవచ్చని వివరించారు.కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు ఇనుముల సతీశ్ పాల్గొన్నారు.

మంథని రూరల్, జనవరి 5: మండలంలోని 34 పంచాయతీల్లో ప్రజా పరిపాలన సభలు నిర్వహించినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. 326 దరఖాస్తులు వచ్చాయన్నారు.

రాజాపూర్, జల్లారం ప్రజా పాలన

రామగిరి జనవరి 05 : రాజాపూర్, జల్లారం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన సభలు నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఓదెల, జనవరి 5: ఓదెల, ఉప్పరపల్లి, జీలకుంటలో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో అబ్దుల్ వాజిద్, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి, సర్పంచ్‌లు పల్లె ఓదెలు, పత్తి మాలతి తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 05: మండలంలోని అడవిశ్రీరాంపూర్, మచ్చుపేట, పారుపల్లి గ్రామాలలో అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. మచ్చుపేట గ్రామంలో మంథని ఆర్డీవో హనుమా నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. అడవిశ్రీరాంపూర్‌లో 1514, మచ్చుపేటలో 691, పారుపల్లిలో 500 ధరకాస్తూలూ వచ్చినట్లు అధికారులు తెలిపారు. గ్రామప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

జ్యోతినగర్, జనవరి 5: ఎన్టీపీసీ పట్టణంలోని కృష్ణనగర్‌లో శుక్రవారం ప్రజాపాలన వార్డు సభ నిర్వహించారు. ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు సభను పర్యవేక్షించారు. డివిజన్‌లో టీవి గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలన వార్డుసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందజేశారు.

ముగిసిన ప్రజాపాలన సభలు

ధర్మారం,జనవరి5: ధర్మారం మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు కానంపల్లిలో సర్పంచ్ గుర్రం మనీషారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సభను జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు. కాగా మండలంలో మొత్తం 17,232 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో భీమ జయశీల తెలిపారు. కార్యక్రమలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జనవరి 5: మండలంలోని సిద్దిపల్లె పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన సభకు 265 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో శేషయ్య సూరి, ఏవో ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్రకుమార్‌లతో పాటు స్థానిక సర్పంచ్ తాటికొండ శంకర్, ఎంపీటీసీ సభ్యులు బోనాల వెంకటస్వామి పరిశీలించారు.

స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 5: దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయని, ఉద్యోగులందరూ స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలని సింగరేణి ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ సూచించారు. ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 సైట్ ఆఫీస్, బేస్ వర్క్‌షాప్‌లో కొవిడ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ కోటయ్య, అధికారులు జీవీ సత్యనారాయణ, సంక్షేమాధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తులు ఆన్‌లైన్

కోల్‌సిటీ, జనవరి 5: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన ప్రజా పాలన వార్డు సభల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఈనెల 17వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్ ఎంట్రీ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో రామగుండం కార్పొరేషన్‌లో శుక్రవారం నుంచి కంప్యూటరీకరణ ప్రక్రియ చేపట్టారు. డేటా ఎంట్రీ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ ఆన్‌లైన్ నమోదు తీరును పర్యవేక్షించారు. వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు నేరుగా కార్యాలయానికి వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. సభలు ముగిసే చివరి రోజు నాటికి 43వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

ఇంటింటికీ అక్షింతలు పంపిణీ

ఓదెల, జనవరి 5: అయోధ్య రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా వచ్చిన శ్రీరాముని అక్షింతలను కొలనూర్‌లో ఇంటింటికీ పంపిణీ చేశారు. మతసామరస్యం ఉట్టి పడేలా మాజీ సర్పంచ్ ఖైరున్నీసా–తాజ్ ఇంటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, వైశ్య సంఘ నాయకులు ఉప్పుల జ్యోతి–వెంకటేశ్వర్లు, రావికంటి శ్రీనివాస్, బండారి ఐలయ్య, కొల్లూరి వనిత పాల్గొన్నారు.

అంధురాలికి కేక్ తినిపిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

లూయీస్ బ్రెయిలీ జయంతి

పెద్దపల్లి రూరల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం లూయీస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు తినిపించారు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లా అంధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సీపీడీవో కవిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూడు రోజులైనా వీడని మిస్టరీ

- పోలీసులకు సవాల్‌గా మారిన మల్లేశ్ హత్య కేసు
- వ్యవసాయ బావిని పరిశీలించిన ఏసీపీ
- పరిశోధనకు ఐదు కమిటీలు ఏర్పాటు
- సమాచారం ఇస్తే రూ.50 వేల రివార్డు ఇస్తాం : ఏసీపీ

ధర్మారం, జనవరి 5 : మండలంలోని బొట్లవనపర్తికి చెందిన వాలుక మల్లేశ్(45) హత్య కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. మూడు రోజులైనా మిస్టరీ తేల లేదు. ఇప్పటికే ఈ కేసులో అనుమానితుడితో పాటు గ్రామానికి చెందిన పలువురిని విచారించినా నిందితులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది. వివరాలోకి వెళ్తే.. బొట్లవనపర్తికి చెందిన వాలుక మల్లేశ్‌కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. మల్లేశ్ గతంలో గ్రామ సుంకరిగా పని చేశాడు. తర్వాత తన కుటుంబాన్ని పోషించడానికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 2న తెల్లవారుజామున మల్లేశ్ ఇంటి నుంచి బయటకు వెళ్లగా, 3న గ్రామ శివారులోని బొట్ల రామయ్య వ్యవసాయ బావిలో అతని మృతదేహం లభించింది. మృతుని గొంతు కోసి ఉండడం, పొట్ట భాగంలో కత్తి పోట్లు ఉండటంతో మల్లేశ్ హత్యకు గురైనట్లు పోలీసులు భావించారు. కాగా, తన భర్త హత్యపై గ్రామానికి చెందిన ఆకారి అంజయ్యపై అనుమానం ఉందని మల్లేశ్ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పెద్దపల్లి సీఐ అనిల్ అనుమానిత కేసుగా నమోదు చేశారు. అంజయ్యతోపాటు ఇది వరకు పేకాట రాయుళ్లతో మల్లేశ్‌కు సంబంధం ఉందని అనుమానిస్తున్న పలువురిని పోలీసులు విచారించారు. అయితే, ఇప్పటి వరకు నిందితుల నిర్ధారణ కాలేదు. దీంతో మూడు రోజులు నుంచి ధర్మారం ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, పోలీసులు గ్రామంలోనే మకాం వేసి హత్య కేసు ఛేదించే ప్రయత్నం చేస్తున్నారు. మల్లేశ్‌ను ఎవరు హత్య చేశారనే విషయం మిస్టరీగా మారింది.

అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : ఏసీపీ ఎడ్ల మహేశ్

మల్లేశ్ హత్య కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పెద్దపల్లి ఏసీపీ మహేశ్ తెలిపారు. మల్లేశ్ మృతదేహం లభించిన వ్యవసాయ బావిని పెద్దపల్లి సీఐ అనిల్, ఎస్ఐ సత్యనారాయణతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. కేసును ఛేదించటానికి ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలు, 10 మంది కానిస్టేబుళ్లతో ఐదు కమిటీలు వేశామని, కేసు పరిశోధనకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. నమ్మదగిన సమాచారం ఇచ్చిన వారికి రామగుండం సీపీ, పెద్దపల్లి డీసీపీ ఆదేశాల మేరకు రూ.50 వేల రివార్డు ఇస్తామని ఏసీపీ వెల్లడించారు.

పేలిన కారు టైరు.. ఇద్దరికి గాయాలు

మంథని, జనవరి 5: కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజు పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కొడారి శంకర్ కారు లో 8వ కాలనీ నుంచి భూపాలపల్లి వైపు వెళ్తుండగా కూచిరాజుపల్లి వద్ద టైరు పేలిపోయింది. దీంతో కారు అదుపుతప్పి అక్కడే ఉన్న గొర్రెల మందను, గొర్రెల కాపరి చెల్కల తిరుపతి, మంథని నుంచి అక్కెపల్లికి బైక్‌పై వస్తున్న పోయిల భూమరాజును ఢీకొట్టింది. చెల్కల తిరుపతి, పోయిల భూమరాజులు తీవ్రంగా గాయపడగా వారిని మంథని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం పెద్దపల్లికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

బ్లేడ్ ట్రాక్టర్‌తో కంచె తొలగిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్
- పాములపేటలో కంచె తొలగింపు

జ్యోతినగర్, జనవరి 5 : సింగరేణి నిర్వాసిత రైతులను ఇబ్బంది పెట్టొద్దని, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం ఒకటో డివిజన్ ఏరియాలోని పాముల పేట, విలేజీ రామగుండంకు చెందిన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సింగరేణి యాజమాన్యం పాములపేటలో కం